# ఎండా?-దాని తాడు తెగేను....

వై. విఠలరావు

★

స్త్రీడవాళ్ళబండిలో ప్రయాణంచేయడం ఫాషన్ తప్పిపోతోంది ఆడవాళ్ళకి రైళ్ళలో, మొన్న నీ మధ్య ప్రయాణాలు చేస్తున్నపుడు ఈ అభిప్రాయం నాకు స్థిరమైంది. మనుదోలు స్టేషను నుండి నెల్లూరు తిరిగివస్తూంటే నేను మామూలుగా ఒక కంపార్టుమెంటులోకి యెక్కేటప్పటికి ఒక వృద్ధదంపతులు ఎదుర్కొలయినారు. ఆ తరువాత ప్రతిఒక్క పురుష ప్యాసింజరుకి, ఒక స్త్రీ పాసింజరు చొప్పున సగంమంది స్త్రీలే. కూర్చుందు కెక్కడా స్థలం లేదు.

ఇంక తాతగారు ఎవరి పెట్టెయో ఒకదానిని కాచుకునివున్నారు. ఎవరో ట్రయినింగు చదువుచున్న ఆమెయో లేక ఎక్కడైన పని చేస్తున్న ఆమెయో, కాకినాడ వెళ్లతోందిట, కాఫికోసమవి గూడూరులో దిగిందట. మళ్ళ అంతు లేనేలేదు. బిట్రగుంటదాకా చూసి పోలీసుకు రిపోర్టు చేస్తానని కూర్చున్నాడు తాతగారు.

ఇంతలో వెంకటాచలపు స్టేషను వచ్చించి. కొంతమంది దిగేరు. ఇద్దరు ముగ్గురు పురుషులెక్కేరు. అంతవరకు క్రింద పరుపుచుట్టమీద కూర్చున్న తాతగారి భార్య బెంచీమీద కూర్చున్న స్త్రీలతో'' సర్దుకో అర్రా! ఒక్క పిసరు. మరేమిటి?" అని అంటూన్నా వాళ్ల వినిపించుకోక పోవడంవల్ల పాపము యిదివరకు స్థానంలోనే కూచుంది.

మళ్లీ బండి కదిలింది,

తాతగారి భార్యమాట విని "ఏమండీ! మీది విశాఖపట్నమా" అని అడిగేను.

"అం అ, తెలిసిందే. ఆ జిల్లానే మాది.' శీకాకుళము మరేమిటి!'' అన్నారు. వారి మాట తీరు ప్రకారము నే ననుకున్నది స్థిరమయింది.

వేదయపాళెము స్టేషను వచ్చింది. అటునుంచి వచ్చేరైలు క్రాసు అవుతుందన్న కారణంచేత బండి చాలసేపు ఆగింది. ఆగిన మూడు నిమిషాలకెల్లా రొజుకుంటూ ఫ్లాస్కు చేతిలో పట్టుకుని ఒక అమ్మాయి "నా పెట్టె కులాసాగా వుందా" అని ఎక్కింది.

అపుడు తాతగారు "మరేమిటి. పోలీసుకిచ్చేద్దామనుకున్నాను" అన్నారు. "పోలీసుకే? యిచ్చేయడమే? పక్క పెట్టెలో టైమయిపోతే గూడూరు స్టేషనులో యెక్కాను కాఫి తాగిం తరువాత" అని నవ్వి పెట్టెమీద కూచుంది.

కంపార్టుమెంటు ద్వారముకి దగ్గరగానే వున్నాయి వాళ్ళ ఆసనాలు. నేను కూర్చుందుకి స్థలంలేక నిల్చుండవలసివచ్చింది.

ఆస్టేషనులోనే ఒక పాతిక,ముప్ఫయి సం॥ల వయసుండే ఒకామె యెక్కింది. ఎవరితోనో ప్రసంగిస్తూను. అతడు పొలంచూసే రైతని నిర్ధారణయింది వాళ్ళ సంభాషణవల్ల. ఎక్కిన మనిషి లోపలకు రాదు. గేటు దగ్గరే నుంచుంటుంది. పరమటియెండ తీక్ష్ణంగా పడుతోంది ఆమెపైని.

అపుడు పెట్టెతాలూకు అమ్మాయి. "ఈ వేపు యెండండీ, ఆ వేపునించుంటే బాగుంటుందండీ," అంది. అంతట ఆ మనిషి. "ఎండా? దాని తాడు తెగేను. ఒక్క క్షణానికేమి? పనిలేదు." అంది.

"తాడు తెగడ మేమిటండీ, మీ కోసమే చెప్తేనూ?" అంది పెట్టె అమ్మాయి.

అయినా కాని ససేమిరా, కదలలేదు. చివరికి మేము నెల్లూరి స్టేషనులో దిగడానికని ఆమెను పక్కకి తోసి సందుచేసుకుని దిగవలసివచ్చింది, ఎండతాడు తెగడమేమిటిగాని, ప్యాసంజర్ల తాడు తెంచేట్టుంది ఆమె.

తాతగారికి, ఆయన భార్యకి వందనాలతో ఆ అమ్మాయి ఆశ్చర్యంతో చూస్తున్న సమయంలో బైటబడ్డాను బండీనుంచి.